# :: “శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం” ::

:: రచన : శ్రీ తాళ్ళపాక పెదతిరుమలాచార్య – తేది : **04.11.2021** ::

:: గానం : శ్రీ నేదునూరి కృష్ణమూర్తి మరియు మల్లాది సోదరులు ::

**01.** పల్లవి : మనసిజ గురుఁడితఁడో మఱియుఁ గలఁడో వేద ।
విసుతుఁ డీతఁడు గాక వేరొకఁడు గలఁడో ॥ ॥ మనసిజ ॥

**02.** చరణం : అందరికి నితఁడెపో అంతరాత్ముఁడనుచు - ।
అందు రితఁడో మఱియు అవల నొకఁడో ।
నందక ధరుఁడు జగన్నాథుఁడు అచ్యుఁతుడు గో- ।
విందుఁ డీతఁడుగాక వేరొకఁడు గలఁడో ॥ ॥ మనసిజ ॥

**03.** చరణం : తనర నిందరికిఁ చైతన్య మొసఁగిన ఆతఁ - ।
డొనర నితఁడో మఱియు నొకఁడు గలఁడో ।
దినకర శతతేజుఁడగు దేవ దేవుడు, త - ।
ద్వినుతుఁ డీతఁడుగాక వేఱొకఁడు గలఁడో ॥ ॥ మనసిజ ॥

**04.** చరణం : పంకజ భవాదులకుఁ పరదైవ మీతఁడని ।
అంకింతు రితఁడో అధికుఁడొకఁడో ।
శాంకరీ స్తోత్రములు సతతమునుఁ గైకొనెడి - ।
వేంకట విభుఁడో గాక వేరొకఁడు గలఁడో ॥ ॥ మనసిజ ॥

\- - -